క్లుప్తంగా

ఎన్‌ఆర్‌ఐల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

జగిత్యాల: జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ శుక్రవారం బెహరాన్‌లో తెలుగు కళాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఎన్‌ఆర్‌ఐల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. గల్ఫ్ భారతి జాగృతి అధ్యక్షుడు హరిప్రసాద్, తెలుగు కళాసమితి అధ్యక్షుడు హరిబాబు, రాధారపు సతీశ్‌కుమార్, మురళి, హరిప్రసాద్, ఫణిభూషణ్‌రెడ్డి, వంశీ, జితేందర్‌రెడ్డి, సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ అందజేస్తున్న సుదర్శన్

మల్యాల: మండలానికి చెందిన చెట్‌పల్లి విద్యాసాగర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. విద్యాసాగర్ పరిస్థితిని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్ చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు వివరించడంతో అతడికి రూ.2లక్షల విలువైన ఎల్‌వోసీ జారీ చేశారు. కాగా శుక్రవారం బాధితుడి కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేశారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆసంపల్లి శివకుమార్ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ



ప్రింటర్ బహూకరిస్తున్న పూర్వ విద్యార్థులు

వెల్గటూర్: ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983–84లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.21వేల విలువ గల హెచ్‌పీ లేజర్ ప్రింటర్ మిషన్ హెచ్‌ఎం శ్రీనివాస్‌కు బహూకరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వైద్య వెంకటేశ్వర్లు, నందిరెడ్డి, శంకరయ్య, శ్రీనివాస్, మల్లేశం, సదాశివ్, రాజమల్లయ్య, మురళి, రాజు, లచ్చయ్య, జనార్దన్ పాల్గొన్నారు.

వీడ్కోలు హంగామా



నృత్యం చేస్తున్న విద్యార్థులు

గొల్లపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలతో అలరించారు. బాలురు తెలంగాణ యాసలో చేసిన మిమిక్రీ ఆకట్టుకుంది. ఎంపీపీ నక్క శంకర్, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, సర్పంచ్ నిషాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లయ్య, లెక్చరర్లు రెమిడి మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆందోళన లేకుండా పరీక్షలు రాయాలి



విద్యార్థులతో అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు

సారంగాపూర్: విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ జిల్లా నోడల్ అధికారి నారాయణ, ప్రిన్సిపాల్ కొంక వేణు సూచించారు. ఈ మేరకు శుక్రవారం సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ గుర్రాల రాజేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పందుల బెడదను తొలగించాలి

రాయికల్: పట్టణంలోని తొమ్మిదో వార్డులోని నాగారం కాలనీలో పందుల మరణాలు రోజురోజుకూ ఎక్కువ కావడంతో వ్యాధులు ప్రబలుతున్నాయని శుక్రవారం వార్డు కౌన్సిలర్ శ్రీరాముల సువర్ణ మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. పందుల బెడదను వెంటనే తొలగించాలని ఆమె కోరారు.

మన ఊరు-మన బడి పనుల్లో జాప్యం

- పనులు ప్రారంభించి ఏడాదైనా పూర్తికాని వైనం
- మే చివరి నాటికి 100శాతం పూర్తికావాల్సి ఉంది
- కొన్ని పాఠశాలల్లో పనులు ప్రారంభం కాని పరిస్థితి



కోనాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఉన్నత పాఠశాల భవనం

సారంగాపూర్: విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పక్కా భవనాల నిర్మాణం, ఆధునిక హంగులు సమకూర్చడానికి మన ఊరు–న బడి కార్యక్రమాన్ని ప్రారంభించింది. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ మేరకు మొదటి విడతలో భాగంగా సారంగాపూర్ మండలంలో 12 పాఠశాలలు, బీర్‌పూర్ మండలంలో 11 పాఠశాలలను ఎంపిక చేశారు. మొత్తం రూ.4.50 కోట్లు మంజూరు చేశారు.

పనుల్లో తీవ్ర జాప్యం..

2022 మార్చిలో పనులు ప్రారంభించారు. కానీ ఏడాది కావస్తున్నా ఇప్పటికీ పనులు పూర్తి కాలేదు. పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకున్న పనులు మినహా మిగిలిన పాఠశాలల పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. పనులు ప్రారంభించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నా.. పనుల్లో వేగం పెరగడం లేదు.

రెండు పాఠశాలల్లో పనులు పూర్తి..

సారంగాపూర్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద పెంబట్ల (ఎస్‌జే కాలనీ) ప్రాథమిక పాఠశాల, పెంబట్లలోని పాఠశాలల్లో 100శాతం పనులు పూర్తి కాగా ఇటీవల ప్రారంభించారు.

పైలెట్ ప్రాజెక్టు కింద రెండు పాఠశాలలు..

బీర్‌పూర్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద తుంగూర్ గ్రామపంచాయతీ వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాలలో 95శాతం పనులు పూర్తయ్యాయి. ఇక్కడ ప్రహరీ నిర్మాణంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆగిపోయింది. కండ్లపల్లి ప్రాథమిక పాఠశాల పనులు 50శాతం మేర పూర్తయ్యాయి.

తాళ్లధర్మారంలో ప్రారంభం కాని పనులు..

తాళ్లధర్మారంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఈ పథకం కింద నిధులు మంజూరయ్యాయి. రెండు పాఠశాలల్లో విద్యుద్దీకరణ పనులు పూర్తి కాగా నిర్మాణ పనులకు సంబంధించి పనులు ఇంకా ప్రారంభం కాలేదు. తుంగూర్‌లో రెండు పాఠశాలల పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

బిల్లుల చెల్లింపులో ఆలస్యం అవుతుందని!

మన ఊరు–మన బడి పనులు నిర్వహిస్తున్నది పూర్తిగా ప్రజాప్రతినిధులే కావడం గమనార్హం. ఇందులో సర్పంచ్‌లు, ఎంపీపీలు, కొన్నిచోట్ల పాఠశాలల విద్యాకమిటీ చైర్మన్లు ఉన్నారు. మన ఊరు మన బడి పథకం నిధుల్లో కొంత రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుండగా, ఇందులో సగం వరకు ఉపాధిహామీ పథకం (ఈజీఎస్) నిధులు ఉన్నాయి. దీంతో పనులు చేసేవారు బిల్లులు ఎప్పుడు వస్తాయో అని ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. కాగా పనులు మే చివరి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం కచ్చితమైన నిబంధన విధించింది. జూన్‌లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో అప్పటి వరకు పనులు పూర్తి చేయాలని అధికారులు పేర్కొంటున్నారు.

పనుల్లో వేగం పెంచుతాం



పనులు పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం, బిల్లుల చెల్లింపుల్లోనూ సమస్య లేదు. సారంగాపూర్, కోనాపూర్ పాఠశాలల భవనాలు స్లాబ్‌నిర్మాణాలు రెండు రోజుల్లో పూర్తి చేస్తాం. బీర్‌పూర్ మండలంలో పనుల్లో వేగం పెంచుతాం.

– భీమయ్య, ఎంఈవో

బిల్లులు వెంటనే చెల్లిస్తున్నాం



బిల్లులు చెల్లింపుల్లో జాప్యం లేదు. సారంగాపూర్ మండలంలో పనుల్లో వేగంగా కొనసాగుతున్నాయి. బీర్‌పూర్ మండలంలో కొంత ఆలస్యం అవుతోంది. పనులు జరిగిన దశ వరకు బిల్లుల చెల్లింపులు పూర్తి చేసాం.

– భూపతి, ఏఈ పీఆర్

రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



కథలాపూర్: రైతు దీక్షలో నాయకులు



రాయికల్: వినతిపత్రం ఇస్తున్న నాయకులు



పెగడపల్లి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష

పెగడపల్లి: రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ నాయకులు విమర్శించారు. పెగడపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో రైతుదీక్ష చేపట్టారు. మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనసూర్య, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, నాయకులు రాజు, అంజన్న, నరేందర్, కిషోర్, అంజి పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్: బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగళారపు లక్ష్మీనారాయణ, ఏనుగు ముత్యంరెడ్డి, అన్నవేణి వేణు, తిప్పిరెడ్డి రాజశేఖర్, తిరుపతినాయక్, మెక్కొండ రాంరెడ్డి, కొల శంకర్, సత్యనారాయణ, రవీందర్, గంగాధర్, లింగారెడ్డి, సతీశ్, నందు పాల్గొన్నారు.

కథలాపూర్‌లో..

కథలాపూర్: మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం రైతుదీక్ష చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ, నాయకులు గాంధారి శ్రీనివాస్, బద్రి సత్యం, శ్రీరాముల ప్రకాశ్, అల్లూరి బాపురెడ్డి, లోకిని గంగనర్సయ్య, కిశోర్, మహేశ్, భూమేశ్వర్ పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

ఇబ్రహీంపట్నం: రైతుల రుణమాఫీ ఏకకాలంలో వడ్డీతో సహా మాఫీ చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు ధర్నా చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు గడ్డం సంజీవ్, ఉపాధ్యక్షుడు గుండేటి సతీశ్, బీజేపీ మండలాధ్యక్షుడు జకరయ్య, ప్రధాన కార్యదర్శులు రణధీర్, బాలు, బీజేవైఎం మండలాధ్యక్షుడు నవీన్, ఉపాధ్యక్షుడు మహేందర్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తీగల శ్రీధర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వెల్గటూర్ మండలంలో..

వెల్గటూర్: బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రావు హన్మంతరావు ఆధ్వర్యంలో వెల్గటూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు దీక్ష చేపట్టారు. కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు, కిసాన్ మోర్చా జిల్లా కోశాధికారి గొంటి ఆనంద్, జిల్లా నాయకులు రమేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

ధర్మపురి పట్టణంలో..

ధర్మపురి: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో రైతుదీక్ష చేపట్టారు. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బండారి లక్ష్మన్, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయిస్తున్న కమిషనర్

రాయికల్: పట్టణంలో మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామని మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. ఇటీవల ప్రజావాణిలో అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు 9వ వార్డులో నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్న నిర్మాణాన్ని శుక్రవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయికల్ మున్సిపల్‌లో టీఎస్‌బీపాస్ ద్వారా ఇళ్ల నిర్మాణానికి అనుమతి పొందాలని, అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేస్తామన్నారు.

లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న ప్రముఖులు

మేడిపెల్లి: మండలంలోని వల్లంపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, సర్పంచ్ వెల్మ సమత, సురేశ్, సంపత్, ఎంపీటీసీ నాయిని మమత, అంకం సాగర్, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

రజక సంఘం అధ్యక్షుడిగా పొన్నం రాజం

కొడిమ్యాల: కొడిమ్యాల రజక సంఘం ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడిగా పొన్నం రాజం, ఉపాధ్యక్షుడిగా మొగిలి గంగాధర్, కోశాధికారిగా మరుపాక దేవయ్య, సభ్యులుగా కాసారపు మొండయ్య, కాసారపు వెంకటనర్సు, మొగిలి సురేశ్, మారుపాక కొమురయ్య, మొగిలి గంగరాజు, మొగిలి లక్ష్మీరాజం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సంక్షిప్త వార్తలు

✦ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాలరూరల్: పట్టణంలోని టౌన్–1 పరిధిలో శనివారం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల దృష్ట్యా సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ అశోక్ తెలిపారు.

కోరుట్ల పట్టణంలో..

కోరుట్ల: పట్టణంలోని 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల దృష్ట్యా పట్టణంలో శనివారం మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో టౌన్ ఏఈ శ్యామ్ శుక్రవారం తెలిపారు.

కొడిమ్యాల మండలంలో..

కొడిమ్యాల: మండలంలోని తిర్మలాపూర్ సబ్‌స్టేషన్ మరమ్మతు పనుల దృష్ట్యా శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మల్యాల ఏడీఈ బాలలింగం తెలిపారు.

✦ ఉపాధిహామీ పనులు పరిశీలన

కథలాపూర్: మండలంలోని తాండ్ర్యాల, గంభీర్‌పూర్, దూలూర్ గ్రామాల్లో శుక్రవారం ఉపాధిహామీ పనులను మండలాధికారులు పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను తనిఖీ చేశారు. వననర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జనార్దన్, ఎంపీవో గంగాధర్, ఏపీవో రాజేందర్, టీఏలు పాల్గొన్నారు.

✦ ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలో గల్ఫ్ సేవాసమితి సభ్యులు నిర్మించిన శ్రీలక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం ముగిశాయి.

✦ సంత్ సేవాలాల్ జయంతి

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట శివారు గిరిజన తండాలో శ్రీసంత్‌సేవాలాల్ జయంతి శుక్రవారం నిర్వహించారు.

✦ క్షీరాభిషేకం

కోరుట్లరూరల్: మండలంలోని సర్వరాజ్‌పూర్ గ్రామంలో శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కోరుట్ల నియోజకవర్గానికి 1100 దళితబంధు యూనిట్లు మంజూరు చేయటంపై హర్షం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు నత్తి రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ బిట్కు న్యాయమూర్తి పాల్గొన్నారు.

✦ కంటివెలుగును వినియోగించుకోవాలి

రాయికల్: కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మ్యాకల సుమలత కోరారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కుర్మపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

✦ 18న తైబజార్ వేలం

రాయికల్: మున్సిపల్‌లో ఈనెల 18న మధ్యాహ్నం 3 గంటలకు 2023–24కు గాను తైబజార్ వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్ తెలిపారు. ఈ వేలంలో పాల్గొనే వారు మున్సిపల్ పేరుపై ధరావత్ సొమ్ము రూ.50 వేలు, సాల్వెన్సీ సర్టిఫికెట్ రూ.2లక్షలు లేదా రూ.20 వేలు డీడీరూపంలో చెల్లించి డీడీసీ 17న సాయంత్రం 4.30లోపు కార్యాలయంలో చెల్లించాలన్నారు.

ఘనంగా లలితమాత విగ్రహ ప్రతిష్ఠాపన



హోమంలో పాల్గొన్న భక్తులు

జగిత్యాలరూరల్: జగిత్యాలరూరల్ మండలం పొలాస గ్రామ శివారులోని శ్రీలలితమాత దేవాలయంలో శుక్రవారం శ్రీలలితమాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. ప్రముఖ వేద పండితులు నంబి వేణుగోపాలచార్య కౌశిక ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు తీగుళ్ల విష్ణుశర్మ, ఆలయ చైర్‌పర్సన్ చెల్లెం స్వరూప, ఎన్నం కిషన్‌రెడ్డి, గుండేటి రాజు, తిరుపతి, శంకరయ్య, లక్ష్మీనారాయణ, రాజేశం, సత్తయ్య, మహేందర్ పాల్గొన్నారు.

ఫొటో స్టోరీ



వైకుంఠధామం పరిసర ప్రాంతాల్లో దుర్గంధం

ధర్మపురి: ధర్మపురిలోని గోదావరి ఒడ్డున నిర్మించిన వైకుంఠధామం పక్కనున్న ఖాళీ స్థలంలో చనిపోయిన కుక్కలు, పందుల కళేబరాలు వేయడంతో దుర్గంధం వెదజల్లుతోందని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దీకొండ మహేందర్ అన్నారు. వైకుంఠధామం పరిసర ప్రాంతాలను శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు పరిశీలించగా అక్కడ చెత్తా చెదారంతో పాటు జంతు కళేబరాలు దర్శనమిచ్చాయి. దీంతో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. దహన సంస్కారాల కోసం వచ్చే ప్రజలు దుర్గంధంతో ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు అరెకెల్ల సతీశ్, జిలపెల్లి రవి, బొల్లారపు పోచయ్య ఉన్నారు.

మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే



నివాళి అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

జగిత్యాల: ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె వర్ధంతిని పురస్కరించుకుని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయకులు ఈశ్వరయ్య, సీపతి రమేశ్, రాంచందర్ పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి



పూలమొక్క అందిస్తున్న సభ్యులు

పెగడపల్లి: మండలంలోని నూతనంగా ఎన్నికైన నంచర్ల గ్రామశాఖ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సంఘం సభ్యులు శుక్రవారం కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క బహూకరించారు. ఈ మేరకు గొర్రెల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. సంఘం అధ్యక్షుడు మ్యాకల మల్లేశ్‌యాదవ్, కార్యదర్శి నర్సయ్య, డైరెక్టర్లు రాజేశ్, రాయమల్లు, అంజమ్మ, రాయమల్లు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీస్ కళాబృందం

సారంగాపూర్: సైబర్‌నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సారంగాపూర్ ఎస్సై మనోహర్‌రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి మండలంలోని నాగునూర్ గ్రామంలో పోలీసు కళాబృందాలతో అవగాహన కల్పించారు. షీటీమ్స్ మహిళలు, యువతులు, బాలికలకు అందుబాటులో ఉంటాయని, ఏదైనా ఆపద వచ్చినప్పుడు వారి సాయం తీసుకోవాలని సూచించారు. సర్పంచ్ దమ్మ గంగు, ఎంపీటీసీ మాలెపు విమల ఉన్నారు.

రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

కోరుట్ల: కోరుట్ల నియోజకవర్గంలో శనివారం నిర్వహించే తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని టీపీసీసీ నాయకుడు కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కోరుట్లలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ, మెట్‌పల్లి మార్కెట్‌యార్డు సందర్శన, అనంతరం కోరుట్ల మండలం అయిలాపూర్ నుంచి పాదయాత్ర ప్రారంభించి సాయంత్రం కోరుట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహిస్తారని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్‌గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకటగౌడ్, కిసాన్ సెల్ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు కొమ్ముల సంతోష్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎర్రండి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొనాలి

మల్లాపూర్: నియోజకవర్గంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టనున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ముత్యంపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ వద్ద రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో శుక్రవారం నిర్వహించే కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డ్రా పద్ధతిన మైనార్టీ రుణాలకు ఎంపిక



డ్రా తీస్తున్న ఎంపీపీ జాజాల భీమేశ్వరి

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మైనార్టీ రుణాలకు డ్రా పద్ధతిన ఎంపిక చేశారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను మైనార్టీ రుణాల కోసం మండలంలోని 32 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇద్దరి దరఖాస్తులు తిరస్కరించగా 30మంది డ్రాలో పాల్గొన్నారు. ఎంపీపీ జాజాల భీమేశ్వరి ఆధ్వర్యంలో డ్రా పద్ధతిన ఎంపిక చేశారు.

ఎస్సెస్సీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

మల్లాపూర్: ఎస్సెస్సీ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆలీమొద్దీన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన నత్యాలు, నాటికలు, గేమ్ షోలు, అభినయ కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.